ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -265 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 30 జూలై 2025

# ఉగ్రవాదులను హతం చేయడానికి తిథి వారాలుచూడాలా



### ఎవరి హయాంలో పివోకె పాక్ చేజిక్కింది
### 1971లో పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూలై29 ఆంధ్ర ప్రగతి** ఉగ్రవాదుల ఏరివేతకు తిథివారనక్షాత్రాలు చూడాలా అని ప్రధాని ఘాటు విమర్శలు చేశారు. ఎవరి హయాంలో పివోకే పాక్ ఆధీనంలోకి వెళ్లిందో తెలియదా అని విమర్శించారు. 1971లో పివోకెను స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చినా చేజార్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ మహాదేవ్ ద్వారా పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతాది 2లో...

# త్వరలోనే యాప్...

### వేధింపులకు గురైన వారు ఫిర్యాదు చేయొచ్చు
### తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్
### తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పీఏసీ మీటింగ్ హాజరైన జగన్
### త్వరలోనే కొత్త యాప్ తీసుకువస్తున్నట్టు జగన్ ప్రకటన



**తాడేపల్లిజూలై29 ఆంధ్ర ప్రగతి**
వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.

మిగతాది 2లో...



# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

- సింగపూర్ లో చంద్రబాబు బృందం మూడో రోజు పర్యటన
- సింగపూర్ పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- ఏపీలో అనుకూల పరిస్థితులపై వివరణ
- మంత్రి లోకేశ్ సమక్షంలో యూట్యూబ్ అకాడమీతో ఎంఓయూ
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

**సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు చంద్రబాబు పిలుపు**



**సింగపూర్ జూలై29 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు.

# పెహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం

### ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హెూంమంత్రి ప్రసంగం



- ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు.. అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్
- తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా
- పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న
- ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హెూంమంత్రి

2లో.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన చేపట్టాం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



2లో.



## ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

2లో.

ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

# రేషన్ మరింత స్మార్ట్

- క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు
- ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ
- రేషన్ పంపిణీలో ఇక మరింత పారదర్శకత
- మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



6లో.

# ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష



- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు
- ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి
- నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం

2లో.

# త్వరలోనే యాప్...

(మొదటి పేజీ తరువాయి)

జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

**చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు**

**ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి**

**నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం**

గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. స్మార్ట్ మీటర్ల వల్ల అధికంగా బిల్లులు వస్తున్నాయన్న ప్రచారంతో చాలా మంది వినియోగదారులు వీటి బిగింపును వ్యతిరేకిస్తున్నారు.ఈ క్రమంలో స్మార్ట్ మీటర్ల అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టతనిచ్చారు. ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అధికారులను ఆదేశించారు. ప్రజామోదం లేకుండా ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదని అన్నారు. విశాఖపట్నంలో నిన్న మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి వీటిని బిగించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో స్మార్ట్ మీటర్లపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పీఎం సూర్య ఘర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో లోఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఏపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను మంత్రి ఆదేశించారు.

# ఏపీ కానిస్టేబుల్ ఫలితాలు వాయిదా..

**జూలై29 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల విడుదల వాయిదా పడింది. ఈ రోజు ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా చివరి నిమిషంలో ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. తుది జాబితాను మరోసారి పరిశీలించాలని పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ నిర్ణయించిందని, ఎలాంటి చిక్కులు రాకూడదనే ఉద్దేశంతోనే వాయిదా వేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ రోజు ఫలితాలను పరిశీలించి బుధవారం విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022 జనవరి 22న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,09,579 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఎగ్జామ్ కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 5,03,487 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా, 4,58,219 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత మార్కులను ఓసీలకు 40%, బీసీలకు 35%, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 30 శాతంగా నిర్ణయించారు.

# ఉగ్రవాదులను హతం చేయడానికి తిథి వారాలుచూడాలా

ఆపరేషన్ మహాదేవ్ నిన్న ఎందుకు చేపట్టారని ఆరోపిస్తున్నారు. ఎప్పుడు పట్టుకున్నారు.. నిన్ననే ఎందుకు కాల్చారంటూ ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదుల్ని హతం చేయడానికీ తేదీలు, వారాలు చూడాలా అని ప్రశ్నించారు.ఎవరి కాలంలో పీవోకే.. పాక్ కబ్జాలోకి వెళ్లిందో అందరికీ తెలుసు. దేశభద్రత విషయంలో కాంగ్రెస్ మొదటు-÷-నంచీ ఉదాసీనంగానే వ్యవహరించిందని ప్రధాని మోదీ ఆక్షేపించారు. 1971లో పీవోకేను వెనక్కి తీసుకొనే అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదు. అప్పుడు వేలాది మంది పాక్ సైనికులు మనకు బందీలుగా చిక్కారు. 1971లో మన సైన్యం పాక్ భూభాగంలో వేల కిలోమీటర్లు ముందుకెళ్లింది. ముందుచూపుతో వ్యవహరించి ఉంటే పీవోకేను అప్పుడే తిరిగి పొందేవాళ్లం. పీవోకేను తిరిగి పొందే సువర్ణావకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసింది. 1974లో కచ్చతీవు దీవులను శ్రీలంకకు అప్పగించారు. కచ్చతీవు దీవులు శ్రీలంకకు వెళ్లిపోవడంతో తమిళ జాలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సైన్యంపై నమ్మకం ఉన్నచోటే ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉంటుంది. దేశం సురక్షితంగా ఉన్నప్పుడే విజ్ఞానపరంగా అభివృద్ధి చెందుతాం. కాంగ్రెస్ ఎప్పుడూ నిరాశాభావంలోనే ఉంటోంది. ఆయుధపరంగా ఎంత పటిష్ఠంగా ఉన్నా.. శాంతి కోసమే ప్రయత్నిస్తాం. పీవోకేను తిరిగి -కై-వసం చేసుకోవాలని విపక్షాలు అడుగుతున్నాయి. పీవోకేను ఎందుకు వెనక్కి తీసుకురాలేదని కాంగ్రెస్ అడుగుతోంది. భారత రక్షణ పరిశ్రమల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. రక్షణ రంగంలో ప్రైవేటు- పరిశ్రమలకు తలుపులు తెరిచాం. గతంతో పోలిస్తే రక్షణ బడ్జెట్ మూడింతలు పెరిగింది. రక్షణ ఉత్పత్తుల్లో 250శాతం వృద్ధి నమోదైంది. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 30 రెట్లు- పెరిగాయి. మన రక్షణ ఉత్పత్తులు 100 దేశాలకు చేరుతున్నాయి. రక్షణ ఉత్పత్తుల మార్కెట్‌లో భారత్ జెండా పాతింది. ఆత్మనిర్భర్ ఉత్పత్తులతో భారత యువత సత్తా చాటు-తోంది. ఆయుధాలమయమైన ప్రపంచంలో విశ్వశాంతి ముఖ్యం. భారత్ యుద్ధ దేశం కాదు.. బుద్ధ దేశమని మోదీ అన్నారు.

# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

**సింగపూర్ జూలై29 ఆంధ్ర ప్రగతి**



అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని... 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఏపీ గ్రోత్ ఇంజిన్ గా విశాఖ

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో భేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

### జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి

అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

### సింగపూర్ ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.

### ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు.

### మంత్రి లోకేశ్ సమక్షంలో టెజారాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-ఏపీఏసీ గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ

# పెహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం

**జూలై29 ఆంధ్ర ప్రగతి**



జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు.ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు.పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు.పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన చేపట్టాం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**మంత్రులతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి**

**తాండూరుజూలై29 ఆంధ్ర ప్రగతి**



ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు.

అలగే పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుడైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది.

ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

## బెల్డొన గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి ఆస్పరి మండలం జూలై 29:** చిప్పగిరి మండలం, బెల్డొన గ్రామం లోని శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు గీతా ప్రచారకులు జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణంపై ధార్మిక ప్రవచనం చేశారు. అలాగే గురువారం వరకు ప్రతిరోజు స్థానిక భజన మండలి చేత భజన కార్యక్రమాలు, శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు భీమ లింగ గౌడ్, వేద పండితులు రామానాథ్ శ్యాస్త్రి ఆలయ అర్చకులు శ్రీరాములు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలను బెస్ట్ పాఠశాలగా గుర్తింపు.

### 29 న పాఠశాలలో సమావేశం. - డాక్టర్ ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 29:** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల పీ ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ బెస్ట్ స్కూల్ గా ఎంపిక కావడం జరిగింది అని కావున లాంచింగ్ ప్రోగ్రామ్ కలదు. ఈ ప్రోగ్రామ్ ను వెంటనే చేయవలసినదిగా డిఇఓ నుండి 28 వ తేదీన ఆదేశాలు రావడం జరిగింది అని వెంటనే స్పందించి 29 వ తేదీన బుధవారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమాలు నిర్వ ఇస్తామని ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఇశ్రత్ బేగం అన్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా అధికారులు డి ఈ ఓ ఇతర అధికారులు రావడం జరుగుతుందని అన్నారు. కనుక, మీడియా మిత్రులు అందరు విచ్చేసి కార్యక్రమా లను జయప్రదం చేయవలసినదిగా-ఇశ్రత్ బేగం తెలిపారు.

## జిల్లాలోనే ఆదర్శ పాఠశాలను బెస్ట్ స్కూల్ గా ఎన్నిక.

### -టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి యామగురప్ప.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 29:** జిల్లాలోని శిరివెళ్ళ ఆదర్శ పాఠశాలను బెస్ట్ పాఠశాలగా గుర్తింపు ఎన్నిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని సిరివెళ్ల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి యామగురప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల సిరివెళ్లలో జూలై నెల 29 తేదీన ఆదర్శ పాఠశాలను పిఎం శ్రీ బెస్ట్ స్కూల్ గా ఎన్నికైన అయిన, ఎన్నుకున్న బడినందుకు దేశానికి అంకితం చేశారన్నారు. మన యూని యన్ కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ 29-7 -2025 వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా బెస్ట్ పీఎంసీ స్కూళ్లను పిఎంసి స్కూళ్లను దేశానికి అంకితం చేశారు. పిఎం శ్రీ స్కూల్ అనగా పీఎం శ్రీ పారామీటర్స్ ప్రకారంగా కొన్ని స్కూల్లను కేంద్ర ప్రభుత్వం ఎన్నుకొంది. వీటికి మంచి ఫండ్స్ నివ్వడము డెవలప్ చేయడానికి స్కూల్ గా ఎన్నుకున్నబడిన స్కూలు ప్రాంతంలో ఎగ్జాంపుల్ అంటే ఉదాహరణ స్కూల్ గా ఆదర్శ స్కూల్గా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వ ము శ్రీ ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఆఫ్ రైసింగ్ ఇండియా అనే స్కీన్ ద్వారా డెవలప్ చేస్తున్నారు. మన నంద్యాలలో 40 పి ఎం సి స్కూల్స్ ఉన్నాయి ఆ 40 స్కూళ్లలో పిఎంసి ఆదర్శ పాఠశాల సిరివెళ్ల బెస్ట్ స్కూల్ గా నంద్యాల డిస్ట్రిక్ట్ లో బెస్ట్ స్కూల్ గా ఎన్నుకున్నబడినది ఎన్నుకున్నబడినందుకు ఈరోజు ఎన్ ఈ పి 2020 ఐదవ వార్షికోత్సవ సంబరాల సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిర్భావం చేశారు. ఆదర్శ పాఠశాల శిరివెళ్ళ బెస్ట్ పి ఎం శ్రీ స్కూల్ గా ఎన్నుకున్న బడినందుకు డిఈఓ జనార్దన్ రెడ్డి , డిప్యూటీ డిఈఓ శ్రీ శంకర్ ప్రసాద్, ఎం పి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం, మరియు టిడిపి లీడర్ యమ గుర్రప్ప, ఏ ఎం ఓ మాధవి లత ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కూడా అభినందించారు. ఆదర్శ పాఠశాల శిరివెళ్ళ భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాలని అందరూ ఆశీర్వదించారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ని కలసిన. వికలాంగుల ఆదర ణ సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియదాసు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 29:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళ్లగడ్డ నియోజక వర్గం భూమా కిషోర్ రెడ్డి ని వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియదాసు మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో పూల మాలలతో సన్మానించా రు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వికలాంగుల సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియ దాసు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై కలిసి పని చేయాలని అంతే కాకుండా స్థానిక సంస్థలే ఎన్నికలలో వికలాంగులకు ప్రాముఖ్యత ఇవ్వాలని అలాగనే నాలుగు శాతం రిజర్వేషన్లు దివ్యాంగులకు 2016 చట్టం ప్రకారం రావాల్సింది రాయితీల విషయంలో అయితేనేమి చర్చించి వికలాంగులకు వైఎస్ఆర్సిపి పార్టీలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జారి మరియదాసు ,రుద్రవరం మండలం అధ్యక్షులు అబ్దుల్, మందలూరు అధ్యక్షులు బాల ఎల్లప్ప ,మిట్టపల్లి అధ్యక్షులు నారాయణ, మండల సెక్రటరీ కొత్తూరు సత్తారు తదితరులు పాల్గొన్నారు. మీ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి అన్నారు.

# దీబగుంట్ల సొసైటీ చైర్మన్ సలిపెల ఓబుల రెడ్డి ఆత్మీయ అభినందన సభ లో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 29:** నంద్యాల పట్టణ శివారులోని రైతు నగరం నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ గురుదత్త గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు దీబగుంట్ల సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సలిపెల ఓబుల రెడ్డి ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభ కు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జూలేపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సలిపెల ఓబుల రెడ్డి ఈరోజు దీబగుంట్ల సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వారికి మరియు డైరెక్టర్లు పుండరీకాక్ష రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు . వీరు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చాలా కృషి చేశారని వారి కృషినీ పార్టీ గమనించి వారికి సుమిచిత స్థానం కల్పించడం జరిగింది అన్నారు . అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రజలకు నిబద్ధతతో సేవ చేయాలన్నారు. పదవిని బాధ్యతగా స్వీకరించి రైతులకు అవసరమైన సేవలను అందించాలన్నారు . సొసైటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చుకొని వ్యవసాయపరంగా రైతులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. అలాగే కమిటీ సభ్యులు అధికారులు సమన్వయంతో పనిచేసి రైతు సంక్షేమం కోసం పారదర్శకమైన నిర్ణయాలను తీసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , ఉర్దూ డిఐ అస్మద్దీన్ , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ , కొట్టాల శివ నాగిరెడ్డి , మాజీ సోసెట్ చైర్మన్ ఒంటి వెలగల భాస్కర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ద్వారా వీరారెడ్డి , గోస్పాడు సొసైటీ అధ్యక్షులు వీరేంద్రసింహారెడ్డి, జూలేపల్లి టిడిపి నాయకులు చిన్న సుబ్బారావు , రవి , మూడువేల సుదర్శన్ రెడ్డి , నీటి సంఘాల ప్రెసిడెంట్ మాజీ ఎంపిటిసి ముడివేల భాస్కర్ రెడ్డి , డి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:** నంద్యాల పట్టణంలోని సలీం నగర్ నందు ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లకు మరియు నాన్ పీహెచ్ వర్కర్ల కి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని చెకప్ చేపించుకుంటూ ఉండాలని అలా చేపించుకున్నప్పుడు మనం ఆరోగ్యంగా ఉన్నామా అనారోగ్యంగా ఉన్నామా అనేది తెలుస్తుందన్నారు . అలాగే మన హెల్త్ కు సంబంధించిన మెడిసిన్స్ ని తప్పకుండా వాడాలన్నారు . ప్రజల ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్, అధికారులు, పారిశుద్ధ కార్మికులు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దాలి.

**ప్రతి ఒక్కరూ పీఎం సూర్యా ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపాలి.**

**నంద్యాల జిల్లాను సోలార్ వెలుగులతో నింపి దేశంలో ఆదర్శంగా నిలపాలి.**

**పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**గృహాలకు సోలార్ విద్యుత్ అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 29:** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పీఎం సూర్య ఘర్ పథకంపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఏపిఎం లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్కరూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ పథకం ద్వారా ఆదాయం పెరగడంతో పాటు పొల్యూషన్ నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఒకసారి ఇంటి పై కప్పులపై సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 25 ఏళ్ల వరకు విద్యుత్ సమస్య ఉండదన్నారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికి అమ్మవచ్చు

కరెంటు పోతుందనే టెన్షన్ ఉండదు

ఈ వి, ఎలక్ట్రానిక్ వాహనాలు చార్జింగ్ లాంటివి కూడా ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. కావున ప్రతి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, గ్రామాలకు వెళ్లి ప్రజాప్రతినిధులను ఎంపిటీసీ, జడ్పిటిసి తదితరులను ఇన్వాల్వ్ చేసి ప్రతి ఇంటి రూప్ టాప్ పైన సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరమన్నారు.

నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 10 వేలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏడు నియోజకవర్గాలకు కలిపి 70 వేల టార్గెట్ చేయాల్సి ఉందన్నారు.

ఈ పథకం ద్వారా ఒక కిలో వాట్ కు 30 వేల సబ్సిడీ, 2, కిలో వాట్స్ కి 60 వేలు,

3,కిలో వాట్స్ కి 78, వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.

ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఉంటుందన్నారు. మంచి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని రాబోయే రోజులలో నంద్యాల జిల్లాను సోలార్ వెలుగులతో నింపి దేశంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## తప్పిపోయిన బాలుడిని గంటల వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగించిన గడివేముల పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 29:** నంద్యాల జిల్లా దామగట్లకు చెందిన ఆవుల.మహేష్ వయస్సు సుమారు 09 సంవత్సరాలు సన్నాఫ్ శ్రీనివాసులు ఈ బాలుడు నిన్నటి దినం స్కూలుకని బయల్దేరి స్కూల్ కి వెళ్లకుండా తల్లికి చెప్పకుండా బ్రాహ్మణకోట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామగట్ల నుండి నందికొట్కూర్ కు వచ్చి అక్కడినుండి గడివేముల మండలం గ్రంధివేములకు వెళ్లడానికి బస్సు ఎక్కి పొరపాటున గడివేములలో దిగి తప్పిపోయినాడని గ్రహించి బస్టాండ్ లో ఏడుస్తూ ఉండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు బాలుడిని గడివేముల పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి విచారించగా ఊరు పేరు తల్లిదండ్రుల పేరు చెప్పడం జరిగింది. అనంతరం ఎస్సై దామగట్ల కు చెందిన జిఎం ఎస్.కె కు సమాచారం అందించి వారి తల్లిదండ్రుల వివరాలు సేకరించి నిన్నటి దినం రాత్రి సుమారు 11:00 గంటలకు బాలుడిని వారికి అప్పగించడం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే స్పందించి బాలుడిని వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చిన గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.






## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత.

### డి ఆర్ ఓ హైమావతి.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 29:** వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డి ఆర్ ఓ హైమావతి అన్నారు. మంగళవారం ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మహానంది లో విద్యార్థులతో కలసి అటవీ శాఖ అధికారులు ర్యాలి నిర్వహించారు. అనంతరం తిమ్మాపురం లోని మాడల్ స్కూల్ నందు మొక్కలు నాటారు.అడవులను రక్షించుకుంటే కలిగే లాభాలను వివరించారు. విద్యార్థులకు పెద్దపులి గురించి వివరించారు.అంతకు ముందు పెద్ద పులిగురించి, అడవులను ఎలా రక్షించుకోవాలి అనే వాటిపై ఎస్ ఏ రైటింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఇంచార్జి రేయింజ్ అధికారి నాజీర్ జా చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ, నాగేంద్ర, ఎఫ్ బి ఓ లు రాణా ప్రతాప్, శ్రీనివాసులు, శంఖరి బాయి,బలరాముడు,సోషల్ ఫారెస్ట్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో ప్రముఖుల పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 29:**మహానంది పుణ్యక్షేత్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ ప్రిజన్స్ అంజనీ కుమార్, కర్నూలు, నంద్యాల జిల్లాల విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట పోలిస్ శాఖ దిగువ శ్రేణి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదు.

### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 29:**రైతులు వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఖరీఫ్ 2025 కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం చేస్తున్నామని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి తాము వేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాలన్నారు. కౌలు కార్డు తీసుకున్న రైతులకు వారి పేరు మీదనే పంట నమోదు చేయడం జరుగుతుందని, ఎవరైనా కౌలు రైతులు ఉంటే వెంటనే సంబంధిత ఆర్ ఎస్ కె సిబ్బందిని గాని, వీఆర్వో ను గాని కలిసి సిసిఆర్సి కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు.రైతులు అజటోబాక్టర్, ఆజోస్పిరిల్లం, అజోల్లా , ఫాస్ఫరస్ సాల్యుబలైజింగ్ బ్యాక్టీరియా వంటి జీవన ఎరువులను అధికంగా వాడి యూరియా ఎరువులను తగ్గించుకోవాలని, తద్వారా భూమిలో కర్బన శాతాన్ని, సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుకోవడం ద్వారా నేలను సారవంతం చేసుకోవచ్చున్నారు. ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరి పంటలో వేయాలని, అదేవిధంగా జింక్ సల్ఫేట్ ను బాస్వరం ఎరువులతో కలిపి వాడరాదన్నారు.దుక్కిలో పొటాషియం ఎరువులను కచ్చితంగా వాడాలన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని, భవిష్యత్తులో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసి ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శశిధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామ ఉద్యాన అధికారి రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో ఆ చిన్న సార్ చెప్పిందే వేదం.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 29:**
మహానంది క్షేత్రంలో ఆ చిన్న సారు చెప్పిందే వేదం గా మారినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది దేవస్థానంలో పనిచేయుచున్న ఔట్సోర్సింగ్ మరియు ఏజెన్సీ సిబ్బందిపై తమ ప్రతాపం చూపిస్తున్నట్లు తెలుస్తుంది. తమ ఒంటెద్దు పోకడతో అందరిపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని ఆ చిన్న సారు పెత్తనం భరించలేకపోతున్నామని ఆలయంలో పనిచేసే పలువురు పర్మినెంట్, ఇతర సిబ్బంది నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నట్లు సమాచారం. అంతా తానై వ్యవహరిస్తూ ఉన్నతాధికారులకు తనకు అనుకూలంగా లేని సిబ్బందిపై ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. తమకు ఇష్టమైన వారిని తనకు కష్టమైన ఇబ్బంది పెట్టకుండా విధులు నిర్వహించే విధంగా వ్యవహరిస్తున్నారని



ఎదురు తిరిగిన వారిపై ఇక్కడ పనికిరారని పారిశుద్ధ్య ఇతర విభాగాల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు తెలియజేసి తమ ఉనికిని కాపాడుకుంటున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. ఇలాంటి విషయాల పై అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆ చిన్న సారు ఇప్పుడు పెద్ద సారుల వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుందని ఆలయ సిబ్బంది నుండి గుసగుసలు వినవస్తున్నట్లు తెలుస్తుంది. గుట్టుచప్పుడు కాకుండా ఆలయ సిబ్బందిపై ఒకరిద్దరు ప్రవర్తిస్తున్న తీరుపై తీవ్ర దుమారం తలెత్తినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇలాంటి వారిని అదుపు చేయలేకపోతే పరిస్థితులు ఎలా ఉంటాయోనని సిబ్బందిలో ఆందోళన వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తుంది. పై స్థాయి అధికారులతో పాటు ఆ చిన్న సార్ కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో బహిరంగంగా పెద్ద సారు దృష్టికి సిబ్బంది తీసుక వెళ్లలేక పోతున్నట్లు సమాచారం.

## మద్యం సేవించి వాహనాలు నడిపేవారు తస్మాత్ జాగ్రత్త.

### మద్యం సేవించి వాహనం నడిపిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కు 7 రోజుల శిక్ష.

### ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 29:**



జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ నిన్నటి దినం అనగా సోమవారం నాడు రాత్రి హైవే రోడ్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా నంద్యాల వైపు నుండి కడప వైపు వెళ్లుచున్న కే.కావేరి ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ ను చెక్ చెయ్యగా మద్యం సేవించి వాహనం ను నడుపుతున్నట్టు రుజువు కావడంతో ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి మంగళవారం నాడు ఆళ్లగడ్డ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా బస్సు డ్రైవర్ అయిన కే. దుర్గాప్రసాద్ సన్నాఫ్ సుధాకర్, సత్యనారాయణ కాలనీ, గుడివాడ టౌన్ అను వ్యక్తికి 07 రోజుల రిమాండ్ విధించగా పోలీస్ వారు నంద్యాల సబ్ జైలుకు పంపడం జరిగింది.
ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు పాలు కావడమే కాకుండా ... ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే మీకుటుంబం నష్టపోవడమే కాకుండా కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టే అవకాశం ఉంటుంది. మద్యం సేవించి వాహనం నడిపితే కొన్నిసార్లు మీ లైసెన్స్ కూడా క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించడం జరిగింది.

## గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం.

### అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 29:**
నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు నేడు గంజాయి, డ్రగ్స్ నియంత్రణ పై జిల్లా నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్ హాజరై మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియంత్రణలో భాగంగా జిల్లాలోని గ్రామీణ పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి గుర్తించిన మారుమూల, అటవీ మరియు దట్టమైన పొదలను తొలగించాలి. రైల్వే స్టేషన్ నందు గల పార్సెల్ ఆఫీసుకు గంజాయి డ్రగ్స్ మొదలగునవి అక్రమంగా రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలి. ఆన్లైన్ లో, కొరియర్ సర్వీసుల ద్వారా ఏదైనా మాదకద్రవ్యాలు రవాణా జరుగుతుంటే వాటిపై నిఘా ఉంచాలి.పాఠశాలలు కళాశాలలో ఈగల్ కమిటీలు నిర్వహించి విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.స్కూలు కళాశాలలకు 100 మీటర్ల దూరంలో నిషేధిత పొగాకు,మాదకద్రవ్యాలు మొదలగు వస్తువులు విక్రయించే వ్యాపార సముదాయాలు ఉన్నాయేమో తనిఖీలు నిర్వహించి వాటిని పూర్తిగా అరికట్టాలి.గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా విరివిగా స్కూలు కాలేజీలలో విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి. గంజాయి, డ్రెస్ కేసులలో పట్టుబడిన ముద్దాయిలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనించాలి.
2025 సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 9 కేసులు నమోదు కాగా 15 కేజీల గంజాయిని సీజ్ చేయడం మరియు 20 మందిని అరెస్టు చేయడంతో పాటు మూడు వాహనాలు సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ హనుమన్న, జిల్లా ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్,నంద్యాల మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కుమారి, నంద్యాల డిఐఈఓ శంకర్ నాయక్ గారు మరియు వివిధ శాఖలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం.

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జులై 29:**
ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి వాటిని గాలికి వదిలేసారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల కేంద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి నేతలు రాష్ట్ర ప్రజలను సూపర్ సిక్స్ పథకాల పేరుతో మోసం చేసి అధికారాన్ని దక్కించుకున్నారని, ఇచ్చిన హామీలను, వాగ్దానాలను గాలికి వదిలేసారని విమర్శించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించిన మేనిఫెస్టోలోని పథకాలను 99% అమలు చేశారని, ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గోస్పాడులో అమ్మఒడి పథకంలో అర్హులైన 449 విద్యార్థుల తల్లులకు వారి ఖాతాలో నేరుగా నగదును జమ చేశారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా కేవలం 376 మంది విద్యార్థుల తల్లులకు మాత్రమే నగదును అందించారని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండి నేటి వరకు వైఎస్ఆర్సిపి ఎంపీలను, ఎమ్మెల్యేలను,నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడియా ప్రతినిధులను అలాగే ప్రభుత్వంలో పని చేసిన ఉన్నత అధికారులను టార్గెట్ చేస్తూ వారిని వేధింపులకు గురిచేసి అక్రమ కేసులను బనయించారని అన్నారు. ఇక రైతులకు అన్నదాత సుఖీభవ అమలు ఊసే లేదని తెలిపారు. పొదుపు సంఘాలకు వడ్డీలు లేని రుణాలను అందించిన పరిస్థితి కనిపించలేదని విమర్శించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూలు తెగలు, మైనార్టీలకు 50 సంవత్సరాల వయస్సు పైబడిన అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని కూటమి ప్రభుత్వ నేతలను సూటిగా ప్రశ్నించారు. తామ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని ప్రజలకు హామీలు ఇచ్చారని అయితే నేడు అందుకు విరుద్ధంగా ప్రజలకు విద్యుత్ షాక్ కొట్టే విధంగా చార్జీలను రెట్టింపు చేశారని అన్నారు. వర్షాలు బాగా కురిసి రైతులు పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధమైనప్పుడు సాగుకు యూరియా కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సర్పంచ్ నుండి జడ్పిటిసి వరకు అందిస్తున్న గౌరవ వేతనాలను పెంచుతామని చెప్పారని, అయితే ఇచ్చే గౌరవ వేతనాలను సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల పదివేల రూపాయల స్టైఫండ్ ఇస్తామని చెప్పి న్యాయవాదులనే మోసం చేశారని ఎద్దేవా చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటికి బదిలీ అయిన 60 వేల మంది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు బకాయి పడ్డారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీ ఎటుపోయిందో చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2014 వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని రెగ్యులర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని తెలిపారు. గోస్పాడు గ్రామానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నాడు నేడు క్రింద ఒక కోటి రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటిని అమలు చేయకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని, ఇటువంటి కూటమి ప్రభుత్వానికి ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రతి ఇంటికి తిరిగి వాస్తవ పరిస్థితులను తెలియజెప్పాలని, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకుడు, కార్యకర్త విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో. మాజీ జడ్పిటిసి ప్రహ్లాద రెడ్డి,గోస్పాడు ఎంపీపీ ఆర్థర్ సైమాన్, వైఎస్ఆర్సిపి గోస్పాడు మండల అధ్యక్షుడు పిపి రాజశేఖర్ రెడ్డి, గోస్పాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు బెక్యాం రామ సుబ్బారెడ్డి, పిపి మధు సుదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజు మరియు ఎంపీటీసీలు సర్పంచులు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరం.**
**రీసైక్లింగ్ పై దృష్టి సారించండి.**
**ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీయైన బనగానపల్లెకి రూ.5 లక్షల బహుమతి.**
**కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డా.పి.కృష్ణయ్య.**
**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు కృషి చేస్తున్నాం.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 29 :**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అందుకు తగిన చేయూతను ఇవ్వాల్సి ఉంటుందని రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డా.పి.కృష్ణయ్య సంబంధిత అధికారులు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో... కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డా.పి.కృష్ణయ్య (రిటైర్డ్ ఐఏఎస్) అధ్యక్షతన సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.... ప్లాస్టిక్ అనేది మనషుల జీవితంలో భాగస్వామ్యం అవ్వడం జరిగిందని వాటిని క్రమేపి తగ్గించడానికి అందరూ చేయూతను అందజేయాలన్నారు. ప్లాస్టిక్ అనేది ఎక్కువ శాతం డ్రైన్స్ లో నిల్వఉండడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై కేంద్ర ప్రభుత్వం 2001లో నిషేధం ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 2021లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం విధించడం జరిగిందన్నారు. మున్సిపల్ ప్రాంతాల పరిధిలో ప్లాస్టిక్ ను నియంత్రించేలా కృషి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ కమీషనర్లపై ప్రాథమికంగా ఉందన్నారు. జిల్లా అధికారులు కూడా వారి సమీక్షలలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అజెండాగా పెట్టుకొని ప్లాస్టిక్ నివారించడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో బనగానపల్లి పంచాయతీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా చేపడుతున్న చర్యలపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లి గ్రామపంచాయతీకి ఐదు లక్షలు బహుమతి ప్రకటించారు. ఈ నగదు ద్వారా గ్రామ పంచాయతీ అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా ఆకులతో దొన్నెల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నగదు పురస్కారాన్ని ఇతర పంచాయతీలు ప్రోత్సాహకంగా తీసుకొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు నిరోధించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను చైర్మన్ కోరారు. రీసైక్లింగ్ చేయడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సృష్టిలో ఏది నిరుపయోగం కాదని వాటిని సద్వినియోగం చేసుకునే సాంకేతికతను మనం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇతర దేశాలలో పర్యావరణ పరిరక్షణలో అందరూ పాలుపంచుకుంటారని అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలన్నారు. అంతేకాకుండా వేస్ట్ ఎక్స్ఛేంజ్ సెంటర్ ను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. వ్యాపార పరంగా ప్లాస్టిక్ వస్తువులు జిల్లాలోకి రాకుండా జిల్లా రవాణా అధికారి అందుకు తగిన తనిఖీలు పెంచాలన్నారు. ఆర్టీసీ ప్రాంగణంలో నిర్వహించే వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు అన్ని బస్సుల్లో ప్లాస్టిక్ వినియోగంపై నినాదాలు రాయించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అందజేసే ఆహారాన్ని ప్లాస్టిక్ బాక్సుల లో కాకుండా స్టీల్ బాక్స్ లలో పంపేలా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అలాగే దేవాలయాల వద్ద ప్రసాద పంపిణీ కేంద్రాలలో కూడా బయోడిగ్రీ డబుల్ కవర్స్ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.
అనంతరం తాను ఇదివరకు ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో ఆదోని ఆర్డీవో గా సేవలు అందించాలని, అదేవిధంగా 2014లో ఏపీఐఐసీ చైర్మన్ గా ఉన్న సమయంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్, జై రాజ్ ఇస్పాత్ స్టీల్, గ్రీన్ కో, డిఆర్డిఓ సంస్థల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూములను గుర్తించడం జరిగిందని చైర్మన్ గుర్తు చేసుకున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ...... జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించడానికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లాలో బనగానపల్లి గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగ్స్, చేతి సంచీలు వినియోగించడం పట్ల పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వీటి ద్వారా సుమారుగా 70 శాతం ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గడం జరిగిందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రకటించడం జరిగిందని, అదేవిధంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రణాళికల వారీగా క్లియర్ చేసామని కలెక్టర్ ఛైర్మన్ కు వివరించారు. అదేవిధంగా జిల్లాలో 11 ఈ వేస్ట్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు గాను దేవాలయాలలో ప్లాస్టిక్ బదులుగా వెదురుతో తయారుచేసిన కప్స్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వీటి తయారీ ద్వారా చెంచుగూడాల లోని వారికి కూడా ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అందరికీ చైర్మన్, కలెక్టర్ జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు. సమావేశంలో డిఆర్ఓ డి.రాము నాయక్, మున్సిపల్ కమీషనర్ శేషన్న, ఎపిఐఐసి జెడ్ఎం మధుసూదన్ రెడ్డి, డిఎంజిఓ వేణుగోపాల్, వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమీషనర్లు లక్ష్మీ నాయక్, చందన హర్ష, డిటిసి ఐశ్వర్య రెడ్డి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, మార్కెటింగ్ ఏడి రమణ, పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవీ లత, డిపిఓ లలితా బాయి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, మైనింగ్, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారులు, మండలాల మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి.

**సమన్వయంతో విధానపరమైన లోపాలను అధిగమించాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 29 :**
జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో అమలవుతున్న పథకాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పరిశీలించడానికి జిల్లాకు విచ్చేసిన జాతీయ స్థాయి పర్యవేక్షణ కేంద్ర బృందం మరియు జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను పరిశీలించడానికి బృంద లీడర్ సంతోష్ ఫరీదా నేతృత్వంలో ఈనెల 19 నుంచి 29 వరకు జాతీయ స్థాయి పర్యవేక్షణ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించిందన్నారు. సదరు బృందం జిల్లా నందలి మూడు మండలాలలోని ఉయ్యాలవాడ,



జూపాడుబంగ్లా, నంద్యాల మండలంలోని పాంపల్లి, గోవిందపల్లి, జంబులదిన్నె, పారుమంచాల, జూపాడుబంగ్లా, లింగందిన్నె, భీమావరం మరియు బిల్లలాపురం గ్రామపంచాయతీలు సందర్శించి వివిధ కేంద్ర పథకాల కింద అమలవుతున్న పనులను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలలో ఆయా పథకాల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పనులను పరిశీలించి, వాటిలో గుర్తించిన విధానపరమైన అంశాలను కలెక్టర్ సమక్షంలో హాజరైన సంబంధిత శాఖల అధికారులతో బృందం సభ్యులు కూలంకషంగా చర్చించారు. పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన పనులపై పలు సలహాలు, సూచనలు జారీ చేశారు. జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, సూచించిన మేరకు పథకాలను అమలు పరచడంలో ఎలాంటి విధానపరమైన లోపాలు లేకుండా సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు నియమ నిబంధనలకు అనుగుణంగా పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పారదర్శకంగా విధానాలను అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ఎన్ఎల్ఎం లీడర్ సంతోష్ ఫరీదా, సభ్యులు సూర్య ప్రదాన్, డ్వామా పిడి సూర్యనారాయణ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన భవిష్యత్తుకు సహకార సంఘాలు పునాది లాంటివి.

**సహకార సంఘాల ద్వారా అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి. -జెసి సి.విష్ణు చరణ్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 29:**మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు జిల్లా కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ....నంద్యాల జిల్లాలో 56 కో-ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయన్నారు.సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతి గ్రామానికి సొసైటీ సేవలు అందించాలన్నారు. ఇందులో ముఖ్యంగా నాబార్డు, డిసిసిబి లు ఫైనాన్షియల్ గా సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.మల్టీపర్పస్ ఫెసిలిటీస్ సెంటర్ గోడౌన్స్ రైతుల అవసరం మేరకు ఇవ్వాలన్నారు.జిల్లాలో పండిస్తున్న పంటలకు అనవసరంగా యూరియా వాడకూడదని యూరియా ఎక్కువగా వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఒక ఎకరాకు రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని అధిక మోతాదులో యూరియా వాడినట్లయితే పంట దిగుబడి తగ్గిపోయి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, నాబార్డు డిడిఎం కార్తికేయ, డిసిసిబి శివలీల, జెడి ఫిషరీస్, జెడి పశుసంవర్ధక శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ నాయకురాలు శ్రీమతి అరుణా అసఫ్ అలీ సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 29:**
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి అరుణా ఆసఫ్ అలీ వర్ధంతి సందర్బంగా మరియు సంఘ సంస్కర్త శ్రీ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.
శ్రీమతి అరుణా అసఫ్ అలీ జూలై 16, 1909 న హర్యానాలోని కాల్కాలో జన్మించింది. ఈమె కలకత్తాలోని గోఖలే స్మారక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేసింది.
భారత స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొన్న నాయకురాలు.1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్



ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయపతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరనీయురాలు. ఈమె ఉప్పు సత్యాగ్రహములో నిర్వహించిన బహిరంగ ప్రదర్శనలలో పాల్గొన్నది. ఈమెను దేశదిమ్మరి అనే అభియోగము మోపి బ్రిటిష్ వారుఅరెస్టు చేశారు.1932లో తీహార్ జైళ్ళో రాజకీయ ఖైదీగా ఉండగా అరుణ జైల్లో రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష నిర్వహించింది. ఈమె ప్రయత్నం ఫలితంగా తీహార్ జైళ్లో రాజకీయ ఖైదీల పరిస్థితి మెరుగైంది. ఈమె1996 జూలై 29 న స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను అనుక్షణం స్మరించుకుంటూ మన స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.
2) ఈశ్వర చంద్ర విద్యాసాగర్ సెప్టెంబరు 26 - 1820 జన్మించారు. ఈయన బెంగాలీ కవి,విద్యావేత్త, తత్త్వవేత్త, పారిశ్రామిక వేత్త, రచయిత, అనువాదకుడు, సమాజ సేవకుడు. వితంతు వివాహాలు, మహిళల జీవనగతిని మెరుగు పరచడానికి విద్యాసాగర్ అలుపెరగని ఉద్యమాలు చేసిన మహనీయులు.అందరికీ విద్య నేర్పించాలని మహిళలను విద్యాభ్యాసానికి ప్రోత్సహించి జాగృతి పరచారు.విద్యాసాగర్ 1856లో వితంతు పునర్వివాహ చట్టం ప్రతిపాదించి దాని అమలుకు అన్నివిధాలుగా కృషిచేశాడు. ఈశ్వర చంద్ర విద్యాసాగర్ జూలై 29 - 1891 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## జుర్రేరు వాగు సమీపంలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 29:**
బనగానపల్లె పట్టణంలో జుర్రేరు వాగు సమీపంలో బంగారమ్మ తోట దగ్గర నిర్మిస్తోన్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.బంగారమ్మ తోట దగ్గర డ్రైనేజీ అభివృద్ధి పనులను అధికారులుతో కలిసి పర్యవేక్షించి, పలు సూచనలు, సలహాలు చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.డ్రైనేజీ అభివృద్ధి



పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించిన మంత్రి.ఈ సందర్భంగా బంగారమ్మ తోట వద్ద.. 2 వీధుల్లో మౌలిక సదుపాయాలు లేవంటూ మంత్రి దృష్టికి తీసుకొచ్చిన స్థానికప్రజలు.ఆయా సమస్యలను విని, వాటి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని, కాలనీ వాసులకు హామీ ఇచ్చిన మంత్రి,ఆయా కాలనీల్లో తక్షణమే విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

## 31న జగన్ నెల్లూరు పర్యటన

### శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ ఆంక్షలు

**నెల్లూరు,జూలై29 ఆంధ్ర ప్రగతి**
వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీన గురువారం నెల్లూరులో పర్యటించనున్నారు. ఈ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం పది మందికి మాత్రమే అనుమతి అంటూ ఇప్పటికే పోలీసులు నోటీసులు అందించారు. తాజాగా జగన్ జిల్లా పర్యటనపై నెల్లూరు ఇన్ఛార్జి ఎస్పీ దామోదర్ కీలక వ్యాఖ్యలు చేశారు..జన సమీకరణ చెయ్యడం లేదని వైసీపీ నేతలు చెప్పారన్నారు. హెలిపాడ్ వద్ద 10 మందికే అనుమతి ఇచ్చామన్నారు. జైలు వద్ద ముగ్గురికి అనుమతి ఇచ్చినట్లు- తెలిపారు.. జైలు వద్ద పబ్లిక్ కి అనుమతి లేదని.. నిబంధనలు బ్రేక్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. జగన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ- ఇస్తున్నామన్నారు.. రోడ్ షోలకు అనుమతి లేదని.. లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ఇంటి వద్దకు 100 మందికి మాత్రమే అనుమతి ఉందన్నారు. బైక్ ర్యాలీకి అనుమతి లేదని.. ఫ్లకార్డ్స్, బ్యానర్స్ ప్రదర్శిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. 30 యాక్ట్ అమలులో ఉందని స్పష్టం చేశారు.. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఆంక్షలు విధించినట్లు- తెలిపారు.. లైవ్ డ్రోన్స్ ఏర్పాటు- చేస్తున్నాం.. ప్రతి యాక్టివిటీ- కంట్రోల్ రూమ్ లో రికార్డు చేస్తామని స్పష్టం చేశారు. ప్లస్ సెక్యూరిటీ- ఉంది కాబట్టి అందుకు తగ్గట్టు-గానే బందోబస్త్ ఉంటు-ఒదన్నారు..

# మున్సిపల్ కౌన్సిల్ లో నిరసన తెలిపిన టిడిపి కౌన్సిలర్లు..!

...రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా...తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్స్ వార్డుల్లో ఒక్క పైసా పనులు జరగలేదు.

...మా వార్డుల్లో పనులు చేయరా అంటూ కౌన్సిల్ సమావేశంలో కింద కూర్చొని నిరసన తెలిపిన మహిళా కౌన్సిలర్స్.

...మంత్రి నియోజక వర్గంలో మహిళా కౌన్సిలర్స్ నిరసన





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:**
నంద్యాలలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి.ప్రతిపక్షంలో ఉన్నా,అధికార పక్షంలో ఉన్నా ఒక్క పైసా పనులు జరగడం లేదని కౌన్సిలర్స్ వాపోతున్నారు.ఇన్నాళ్లు ప్రతిపక్షంలో ఉన్నాము,అధికారం వచ్చినా ఒక్క పైసా పనులు చేయడం లేదని తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా కౌన్సిలర్స్ జైనాభి,శ్రీదేవి కౌన్సిల్ సమావేశంలో క్రీడా కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.మంత్రి నియోజకవర్గంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.కౌన్సిల్ లో తమ పార్టీ కౌన్సిలర్స్ కింద కూర్చొని నిరసన వ్యక్తం చేసిన స్థానికంగా మంత్రి ఉన్నా పట్టించుకోలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మున్సిపాలిటీ లో కౌన్సిల్ సభ్యులు,చైర్మెన్ వైసిపి నాయకులు కావడంతో అప్పుడు,ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్స్ వార్డుల్లో ఒక్క పని చేయడం లేదు అనేది నగ్న సత్యం.వివరాల్లోకి వెళితే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్స్ కు ఒక్క పని కాకపోవడం విశేషం.నంద్యాల కౌన్సిల్ అంటేనే సంచలనాలకు ,చరిత్ర సృష్టించడానికి వేదికగా మారింది.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపల్ ఎన్నికలు 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి.అప్పట్లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చింది.పట్టణంలో 42 వార్డుల్లో హెూరా,హెూరీగా ప్రచారాలు చేశారు.మున్సిపాలిటీ పీఠం దక్కించుకోవడానికి వైసిపి,తెలుగుదేశం పార్టీల నాయకులు శాయశక్తులా కష్టపడి మున్సిపల్ పీఠాన్ని వైసిపి దక్కించుకుంది.ఆ ఎన్నికల్లో 37 స్థానాల్లో వైసిపి జెండా ఎగుర వేయగా,నాలుగు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో బాలాజీ కాంప్లెక్ 12 వ వార్డులో వైసిపి కి పోటీగా ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ చేసి ఎమ్మెల్యే ఎన్నికలను తలపించారు.పాత్రికేయుడు,రియల్ ఎస్టేట్ వ్యాపారి కావడం,ఆర్యవైశ్యుల ఓట్లు అధికంగా ఉండడంతో గెలుపు నల్లేరు మీద నడక అయినా వైసిపి నేతలు ఆ సీటు గెలవడానికి ఎంతో ప్రయత్నం చేసిన రికార్డు స్థాయిలో వైసీపీ నీ మట్టి జరిపించి భారీ విజయం సాధించారు.మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,వైసిపి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయం మాస్టర్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఖండే శ్యామ్ సుందర్ లాల్ కి విజయం వరించింది.ఇక్కడి వరకు ఒక లెక్క అప్పటి నుంచి రాజకీయ కక్షతో ఆ వార్డుల్లో వైసిపి నేతలు గెలవలేదని కౌన్సిల్ లో ఎన్ని సార్లు వార్డుల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వాగ్వివాదం చేసినా పలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలోనే 2024 లో కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీ సాధించింది.ఆ ఎన్నికల్లో ఎం.ఏం.డి.ఫరూక్ విజయం సాధించడంతో నాల్గవసారి న్యాయ శాఖా మంత్రిగా అయ్యారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రతిపక్షంలో ఉన్నా,అధికార పక్షంలో ఉన్నా ఒక్క పని జరగకపోవడం విశేషం .ఎందుకంటే కౌన్సిల్,కౌన్సిల్ చైర్మెన్ వైసిపి కావడంతో టీడీపీ అధికారంలో ఉన్నా మున్సిపాలిటీ వారి చెప్పుచేతల్లో ఉండడంతో వారు చెప్పిందే వేదంగా నడుస్తోంది.మున్సిపల్ ఎన్నికలు జరిగి నాలుగున్నర ఏళ్ళు పూర్తి కావడంతో ఎన్నికలు దగ్గర పడితే ప్రస్తుతానికి ఒక్క పని చేయకపోవడంతో మరో సారి సీటు వస్తె వార్డుల్లో ప్రజలకు ఏమి సమాధానం ఇవ్వాలని అనుకున్నారో ఏమో ఈ రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండా పూర్తి అయిన తర్వాత తెలుగుదేశం పార్టీ మహిళా కౌన్సిలర్స్ జైనాభి,శ్రీదేవి లు మా వార్డుల్లో పనులు చేయాలంటూ కౌన్సిల్ హాల్ లో కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో లక్షలు ఖర్చు పెట్టీ గెలిచి వార్డులో ఒక్క చిన్న పని చేయించుకోలేక పోతున్నారు కౌన్సిలర్స్.అప్పులు చేసి ఓట్లకు నోట్లు పంచి,నేతలు వార్డుల్లో కి వస్తె ఖర్చులకు భయపడకుండా చేసినా వార్డుల్లో అభివృద్ధి చెందడం లేదని వైసీపీ,టిడిపి కౌన్సిలర్స్ కౌన్సిల్ లో ఎన్నిసారు ప్రశ్నించినా అభివృద్ధి మాత్రం జరగడం లేదు.మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే టీడీపీ కౌన్సిలర్స్ క్రింద కూర్చొని నిరసన వ్యక్తం చేయడం హాట్ టాపిక్ గా మారింది.మరో వైపు మంత్రి నంద్యాలలో ఉన్నా అటువైపు కన్నెత్తి చూడలేదని గుస,గుస లాడుకోవడం విశేషం.రాజకీయాల్లో నిలబడి డబ్బులు పోగొట్టుకోవడం తప్పా ఏమి లేదని ఎప్పుడూ తెలుసుకుంటారు.వచ్చే ఎన్నికల్లో అప్పటి మాదిరి డబ్బులు లక్షలు ఖర్చు పెట్టీ నిలబడే ధైర్యం ఇంకా ఉందా అనే సందేహం వస్తుంది. పాపం మహిళా కౌన్సిలర్స్ కు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూద్దాం.

## చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టేసిన ఏసీబీ కోర్టు

జూన్ 17న చెవిరెడ్డిని బెంగళూరులో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు

40 రోజులకుపైగా విజయవాడ జైలులో చెవిరెడ్డి



**జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఏసీబీ కోర్టులో మరోసారి నిరాశ ఎదురైంది. మద్యం కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడలోని ఏసీబీ కోర్టు కొట్టివేసింది.గత నెల 17వ తేదీన ఆయన బెంగళూరు నుంచి కొలంబోకు వెళ్లే ప్రయత్నంలో ఉండగా లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను కోర్టు ఆదేశాలతో విజయవాడలోని జిల్లా జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు.దాదాపు 40 రోజులకు పైగా ఆయన జైలులోనే ఉండగా, ఇదివరకే పలుమార్లు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా మరోసారి ఆయన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది.మరోవైపు లిక్కర్ స్కామ్ కేసులో పరారీలో ఉన్న నిందితులపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. పరారీలో ఉన్న 12 మంది అరెస్టుకు వారెంట్ జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం వారి అరెస్టుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో అవినాశ్ రెడ్డి, పురుషోత్తం, అనిరుధ్ రెడ్డి, షేక్ సైఫ్, ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, బొల్లారం శివ, రాజీవ్ ప్రతాప్ సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

# ఏపిలో ఇక రేషన్ మరింత స్మార్ట్

క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు

ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ

రేషన్ పంపిణ్ళలో ఇక మరింత పారదర్శకత


మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



అమరావతి,**జూలై29 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు– ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు– తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదని మంత్రి నాదెండ్ల తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డులని పంపిణీ చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కార్డులను భరిస్తున్నాయని వెల్లడించారు. 4.72 శాతం రేషన్ కార్డు దరఖాస్తులు తిరస్కరించామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య కోటి 40 లక్షల 96వేల 86 మందికి కార్డులు ఉన్నాయని వివరించారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. ఈ కార్డులపై ఎక్కడ కూడా నాయకుల ఫొటోలు ఉండకూడదని డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే రేషన్ కార్డులో ఉంటాయని.. వీటిని డెబిట్, క్రెడిట్ కార్డు సైజుల్లో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్ బాగా కనిపించేలా రూపొందించామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సెక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ కార్డులు అందిస్తామని ప్రకటించారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్డులు పంపిణీ చేస్తారని వెల్లడించారు. 94శాతం మందికి ఈ కేవైసీ చేశామని తెలిపారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని వెల్లడించారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మినహా అన్నిచోట్ల పంపిణీ బాగానే జరుగుతోందని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఇబ్బందులను స్వయంగా తామే వెళ్లి పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. రెండో విడతలో దీపం పథకంలో ఈరోజు వరకూ 93లక్షల 86వేల మందికి దీపం పథకం డెలివరీలు పంపిణీ చేశామని తెలిపారు. దీపం–2 పథకాన్ని లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై డైరెక్ట్‌గా వినియోగదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడానికి 4281 మంది లబ్ధిదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా డిజిటల్ వ్యాలెట్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ దీపం పథకాన్ని 30శాతం మంది ఉపయోగించుకున్నారని గుర్తుచేశారు. 2580 మంది లబ్ధిదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.
దీపం పథకంలో 86వేల మంది లబ్ధిదారుల అకౌంట్లు– సక్రమంగా లేకపోవడంతో వారికి డబ్బులు పడలేదని.. వారి వివరాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 4516 ట్రాన్సెక్షన్‌లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని తెలిపారు. వేర్వేరు బ్యాంకు అకౌంట్లు–, ఫోన్ నెంబర్‌లు వేరే ఉండటంతో డబ్బులు పడలేదని చెప్పుకొచ్చారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ కింద గ్యాస్ ఏజెన్సీకి మాత్రమే ఆ కూపన్ చెల్లుతుందని... దీంతో వ్యాలెట్‌లోని పైసలు వేరే అవసరాలకు వాడటానికి వీలుండదని స్పష్టం చేశారు. 86 వేల మంది లబ్ధిదారులని గుర్తించడం చాలా కష్టం అయిందని... అయితే అర్హత ఉన్నవారికి నూటికి నూరుశాతం అందజేస్తామని హామీ ఇచ్చారు. చివరి నిమిషంలో గ్యాస్ బుకింగ్ చేసుకోవడం వల్ల కూడా డబ్బులు పడే అవకాశం లేదని... కాబట్టి ముందే బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపీలో అన్ని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఓ అర్హతగా ఉందని తెలిపారు. ప్రస్తుతం డెత్ కేసుల వరకే ఇప్పుడు తొలగిస్తున్నామని.. ఇప్పటి వరకూ ఏపీలో 3 లక్షల 56 మంది వరకూ డెత్ కేసులుగా గుర్తించి వాటిని తొలగించామని వివరించారు. వలంటరీగా కార్డులు సరెండర్ చేయమని అడగటంతో 12 నుంచి 13 వందల మంది ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీ పిటిషన్‌ల కమిటీ– ఇచ్చిన సిఫార్సులని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని... ఈ విషయంపైనా ఆలోచిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యత అని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.


## కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష

రద్దయ్యిందన్న వార్తలను ఖండించిన కేంద్రం




న్యూఢిల్లీ,,**జూలై29 ఆంధ్ర ప్రగతి**
కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు– ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

## టిటిడికి విరాళంగా ఇంటిని రాసిచిన్న దంపతులు




తిరుమల,,**జూలై29 ఆంధ్ర ప్రగతి**
ఇటీవల మృతిచెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు స్ఫూర్తితో హైదరాబాద్‌కు చెందిన దంపతులు తమ ఇంటిని టిటిడికి విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు అదనపు ఈవోకు సంబంధిత పత్రాలను అందజేశారు. మల్కాజ్‌గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.కనకదుర్గ ప్రసాద్, సునీతా దేవి దంపతులకు సంతానం లేదు. తమ తదనంతరం రూ.18.75లక్షల విలువైన 250 గజాల ఇల్లు శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఇటీవల మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు వీలునామా ద్వారా రూ.3కోట్ల విలువైన ఇల్లు, రూ.66లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన మల్కాజ్‌గిరికి చెందిన దంపతులు తమ ఇంటికి సంబంధించిన ఆస్తి పత్రాలను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి అప్పగించారు. భక్తితో ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని వెంకయ్యచౌదరి అన్నారు. టి.కనకదుర్గ ప్రసాద్, సునీతా దేవి దంపతులను ఆయన అభినందించారు.

## ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ



న్యూఢిల్లీ,,**జూలై29 ఆంధ్ర ప్రగతి**
గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు.
'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహెూమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు.
2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస భవనాలు ధ్వంసమయ్యాయని, గాజా సామాజిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

..............

# ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం

## సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు

భారత్–ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు



కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి.మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978–79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం

జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు.దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది.ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్‌యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది,



ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు ?41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు ?29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై–బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు.ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే గ్రాండ్



మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు. ఇది ఒక కీలక క్షణమని.. కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదని, దేశంలో మహిళా చెస్‌కు ఒక జ్యోతిని వెలిగించిన క్షణమని ప్రశంసలు కురిపించారు. ఏళ్లుగా పురుషుల విభాగంలో గుకేష్, అర్జున్, ప్రజ్ఞానంద వంటి టీనేజ్ సంచలనాలను భారత్ తయారు చేసింది. అయితే రమేష్ చెప్పినట్లుగా, మహిళల విభాగంలో అలాంటి స్ఫూర్తి కనిపించలేదు. "ఈ విజయం ఆ పరిస్థితిని మార్చగలదు," అని ఆయన అన్నారు. ఇది ఎక్కువ మంది బాలికలను 18 ఏళ్లు నిండకముందే గ్రాండ్‌మాస్టర్‌లుగా మారాలని కలలు కనేలా ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలవడం నుంచి బుడాపెస్ట్‌లోని చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకానికి సహకరించడం వరకు, దివ్య ఎదుగుదల స్థిరంగా, అద్భుతంగా ఉంది. అయితే, బటూమి 2025 ఆమెకు ఒక పట్టాభిషేకం లాంటిది. ఒక ప్రపంచ కప్ ఛాంపియన్, ఒక గ్రాండ్‌మాస్టర్, ఒక టీనేజ్ ట్రెయిల్‌బ్లేజర్‌గా దివ్య దేశ్‌ముఖ్ కేవలం ఒక ట్రోఫీని గెలవడమే కాకుండా – కొత్త తలుపులను తెరిచింది.

# 95 ఏళ్ల రికార్డు పై కన్నేసిన శుభమన్ గిల్

భారత్–ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రా... ఉం... సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది.ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931–32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936–37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు.శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది.ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.



# వివాదానికి ఫుల్‌స్టాప్ పడినా?


భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ చివరి దశలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య హ్యాండ్‌షేక్ విషయంలో కొంత వివాదం తలెత్తింది. మ్యాచ్ డ్రా అని దాదాపు ఖరారు కాగా.. భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తన తొలి టెస్ట్ సెంచరీలకు చేరువలో ఉన్నారు. ఆ సమయంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మ్యాచ్‌ను ముగించి.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలపాలని కోరుకున్నాడు. అయితే భారత ఆటగాళ్లు అందుకు నిరాకరించినట్లు తొలుత వార్తలు ప్రచారంలోకి వచ్చాయి.ఈ సంఘటనతో ఇంగ్లండ్ ఆటగాళ్లు కొంత అసంతృప్తితో కనిపించారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన అనంతరం బెన్ స్టోక్స్.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో హ్యాండ్‌షేక్ చేయలేదని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ వీడియో ఆధారంగా బెన్ స్టోక్స్‌పై విమర్శలు వెల్లువెత్తాయి.అయితే ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెడుతూ .. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, క్రికెట్ వ్యాఖ్యాత మైఖేల్ వాన్ తన సోషల్ మీడియా ఖాతాలో మ్యాచ్ తర్వాత తీసిన ఒక కొత్త వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో బెన్ స్టోక్స్.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలుపుతూ స్పష్టంగా కనిపించాడు. బెన్ స్టోక్స్ చాలా తొందరగా హ్యాండ్‌షేక్ చేసి ముందుకు వెళ్లిపోవడంతో కొందరు కరచాలనం చేయలేదని తప్పుగా భావించి ఆ అపోహతోనే కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారని మైఖేల్ వాన్ ఈ వీడియో ద్వారా వివరించారు.ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కూడా బెన్ స్టోక్స్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలుపుతున్న చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసి ఈ వివాదంపై స్పష్టతనిచ్చింది. అంతే కాకుండా మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బెన్ స్టోక్స్ స్వయంగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఇద్దరి అద్భుతమైన ఆటతీరును ప్రశంసించాడు.ఇది ఆట పట్ల బెన్ స్టోక్స్ క్రీడాస్ఫూర్తిని తెలియజేస్తుంది. భారత్,



ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో ఐదో, చివరి మ్యాచ్ జులై 31న లండన్‌లోని ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే సిరీస్‌లో ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో ఉండగా.. ఈ మ్యాచ్‌ను గెలిచి టెస్ట్ సిరీస్‌ను 2–2తో సమం చేయాలని శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు పట్టుదలతో ఉంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని –క్లైమాక్స్ పూర్తయినట్లు– తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.







# సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ–జర్‌ను టీ–మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# వార్నర్‌కు బాహుబలి కిరీటం



డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷–టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కీరిటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో పొంగిపోయిన

# బాలీవుడ్ నటి కంగన రనౌత్

### 'ఎమర్జెన్సీ'లో నటించిన కంగనను స్ట్రాంగర్ నటిగా పేర్కొన్న పవన్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన తాజా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. సాధారణంగా ప్రమోషన్లకు దూరంగా ఉండే పవన్, రాజకీయాల్లోకి వచ్చాక విడుదలైన తొలి సినిమా కావడంతో తన వ్యూహాన్ని మార్చుకున్నారు. 'హోటర్‌ఫ్లై' యూట్యూబ్ చానల్‌లో జరిగిన రాపిడ్ ఫైర్ రౌండ్‌లో పవన్ తన ఆదర్శ సహనటిగా ప్రియాంక చోప్రా లేదా కరీనా కపూర్‌ల కంటే బాలీవుడ్ క్వీన్ కంగన రనౌత్‌ను ఎంచుకున్నారు. ఈ ఎంపికపై మండీ ఎంపీ కంగన రనౌత్ స్పందిస్తూ పవన్ తనను 'స్ట్రాంగర్' నటిగా పేర్కొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.






# మత్స్య కన్యగా ఫరియా అబ్దుల్లా..

### చీరలో చిలిపితనం!

టాలీవుడ్‌కి జాతిరత్నాలు వంటి బ్లాక్‌బస్టర్ మూవీ ద్వారా పరిచయమైన ఫరియా అబ్దుల్లా, మొదటి సినిమా నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంది. కేవలం హాస్య భరిత పాత్రలకే కాదు, ఫ్యాషన్, గ్లామర్ విభాగాల్లోనూ ఆమె తనదైన స్టయిల్‌తో చూపిస్తోంది. తాజాగా ఫరియా షేర్ చేసిన చీరలోని గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ట్రాన్స్‌పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. "మత్స్యకన్య వైబ్స్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే, ఆమె ఈ లుక్‌లో ఒక అందమైన జలకన్యలా మెరిసిపోతోంది. చీరతోపాటు స్లీవ్‌లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్‌ని మరింత హైలైట్ చేశాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన పోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. ఫరియా అబ్దుల్లా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్, మరియు కమెడియన్ టైమింగ్ కారణంగా ప్రేక్షకుల్లో ఓ స్థిరమైన క్రేజ్‌ను నిలుపుకుంటోంది. ఇటీవల కొన్ని ఓటీటీ ప్రాజెక్టుల్లోనూ కనిపించిన ఫరియా, కథల ఎంపికలో తనదైన దృష్టిని చూపుతోంది. ఫరియా కెరీర్‌కి ఈ ఫోటోషూట్స్ ఓ వెరైటీ అడ్డా లాగా మారుతున్నాయి. గ్లామరస్ లుక్స్‌తో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌లలోనూ ఆమె కనిపిస్తూ, తనలోని గ్లామర్‌కి కొత్తగా నిర్వచనం ఇస్తోంది. ఒక క్రేజీ సీక్వెల్ లో నటిస్తుందన్న వార్తలు ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తున్నాయి. దానికి తోడు ఈ లుక్‌తో ఆమె ట్రెండ్ సెట్ చేయడం ఫ్యాషన్ వర్గాల్లో హైలైట్ అవుతోంది. చూస్తుంటే త్వరలోనే ఈ మత్స్యకన్య ముందు మరిన్ని అవకాశాలు క్యూ కట్టడం ఖాయమే.



# విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷–లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు– తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు– బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.

# మహావతార్ నరసింహ అద్భుతం

### చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్




ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

# 'రాజాసాబ్' నుంచి సంజయ్ దత్ లుక్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ లుక్ ఒకటి తాజాగా విడుదల చేశారు. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'రాజాసాబ్' నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై హైప్ క్రియేట్ చేసేలా ఉంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజయ్ దత్ పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చూస్తుంటే అర్థమవుతోంది. కాగా, ఈ మూవీలో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

